ChimataMusic.com
Patha Patala Parnasala

# ఇదే పాటా.. ప్రతీ చోటా.. ఇలాగే పాడుకుంటాను

చిత్రం: పుట్టినిల్లు-మెట్టినిల్లు (1973)

పాడినవారు: బాలు

సంగీతం: సత్యం

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

ఇదే పాటా.. ప్రతీ చోటా.. ఇలాగే పాడుకుంటాను

పలుకలేని వలపులన్నీ పాటలో దాచుకుంటాను

ఇదే పాటా.. ప్రతీ చోటా.. ఇలాగే పాడుకుంటాను

పలుకలేని వలపులన్నీ పాటలో దాచుకుంటాను

ChimataMusic.com
Patha Patala Parnasala

ఇదే పాటా.. ప్రతీ చోటా.. ఇలాగే పాడుకుంటాను

చరణం 1:

నా పాట విని మురిశావు.. ఆపైన నను వలచావు

నా పాట విని మురిశావు.. ఆపైన నను వలచావు

కలలాగ నను కలిశావు.. లతలాగ నను పెనవేశావు

ఒక గానమై.. ఒక ప్రాణమై.. జతగూడి మనమున్నాము.. ఉన్నాము.. ఉన్నాము

ఇదే పాటా.. ప్రతీ చోటా.. ఇలాగే పాడుకుంటాను

పలుకలేని వలపులన్నీ పాటలో దాచుకుంటాను

ఇదే పాటా.. ప్రతీ చోటా.. ఇలాగే పాడుకుంటాను

చరణం 2:

నాడేమి ఉందని భ్రమశేవు.. నేడేమి లేదని విడిచేవు

నాడేమి ఉందని భ్రమశేవు.. నేడేమి లేదని విడిచేవు

ఆ మూడుముళ్ళని మరిచేవు.. నా పాల మనసుని విరిచేవు

ఈనాడు నన్ను విడనాడినా.. ఏనాటికైనా కలిశేవు.. కలిశేవు.. నను కలిశేవు

ఇదే పాటా.. ప్రతీ చోటా.. ఇలాగే పాడుకుంటాను

పలుకలేని వలపులన్నీ పాటలో దాచుకుంటాను

ఇదే పాటా.. ప్రతీ చోటా.. ఇలాగే పాడుకుంటాను

ChimataMusic.com
Patha Patala Parnasala